



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 28 మే 2025 పేజీలు 8

## 42 శాతం రిజర్వేషన్లతోనే
# స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

- పార్టీ పరంగా రిజర్వేషన్లు భిక్ష వద్దు, చట్టపరంగా కావాలి
- అసెంబ్లీ సాక్షిగా చట్టం చేశారు, జీవో జారీ చేయాలి
- అన్ని పార్టీలు రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలి
- పెంచకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం
- 42 శాతం రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి చిత్తశుద్ధి చాటాలి
- అన్ని పార్టీలు విధాన ప్రకటన చేయాలి
- రాష్ట్ర బందు నిర్వహిస్తాం
- చలో ఢిల్లీ చేపట్టి రాహుల్‌కు వివరిస్తాం
- 9వ షెడ్యూల్లో పెట్టాలని కేంద్రంపై నెపం వెయ్యొద్దు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆగ్రహం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్ల తోనే జరపాలని, పార్టీ పరంగా కాకుండా చట్టపరంగా తమకు రిజర్వేషన్లను కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృూఎష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన బీసీ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్ కృూఎష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై రిజర్వేషన్ల పట్ల ప్రభుత్వ ధమననీతిని ఎండగట్టారు. వచ్చే రెండు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు అంటూ లీకుల ద్వారా బీసీల సహనాన్ని పరీక్షించవద్దని ముఖ్యమంత్రినీ హెచ్చరించారు. రాజ్యాంగం లోని ఆర్టికల్ 243- డి6 ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని తెలిపారు. అసెంబ్లీలో చట్టం చేసి జీవో జారీ చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై 9 షెడ్యూల్లో పెట్టాలని లేని నెపాన్ని ఆపాదించవద్దని తెలిపారు. జీవో జారీ చేసి ఎన్నికలకు పోవాలని, కోర్టుల్లో వివాదాలు తలెత్తితే తాము వాదిస్తామని అన్నారు. మిగతా 2లో

## కొంపల్లి మునిసిపాలిటీ శరవేగంగా
# అభివృద్ధి చెందుతుంది

- ప్రణాళికాబద్ధంగా కొంపల్లిని మరింత అభివృద్ధి పరచాలి
- సమీక్షా సమావేశంలో బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కొంపల్లి, మేజర్ న్యూస్ః కొంపల్లి మున్సిపాలిటీ శరవేగంగా అభివృాఎద్ధి చెందుతుందని, కొంపల్లిని ప్రణాళిక బద్ధంగా మరింత అభివృాఎద్ధి పర్చాలని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంధ్ధ అధికారులను ఆదేశించారు. కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృాఎద్ధి పనులు, ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ట్రాఫిక్ సమస్య, నత్తనడకన కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు, అభివృాఎద్ధి పనులు, శానిటేషన్ సమస్యలతో పాటు పలు సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో గ్రేటర్ హైదరాబాద్ నగరానికి ధీటుగా శివారు మున్సిపాలిటీలైన కొంపల్లి, దుండిగల్, నిజాంపేట్ కార్పొరేషన్ ప్రాంతాలు గణనీయంగా అభివృాఎద్ధి చెందాయని, శరవేగంగా అభివృాఎద్ధి చెందుతున్న కొంపల్లి మున్సిపాలిటీని ప్రణాళికాబద్ధంగా మరింత అభివృాఎద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కొంపల్లి మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి చంద్రమోహన్ రెడ్డి, కమిషనర్ కృూఎష్ణారెడ్డి, మేడ్చల్ ఏసిపి వెంకట్ రెడ్డి, అల్వాల్ ట్రాఫిక్ ఇంచార్జ సిఐ హనుమాన్ గౌడ్, ఇంజనీరింగ్, ఇరిగేషన్ లతో పాటు పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి గల్లీని క్లీన్‌గా ఉంచడమే..
# ఫ్రీ మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ఉద్దేశ్యం

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

ఎల్బీనగర్ జోన్ ప్రతినిధి (మేజర్ న్యూస్): ప్రతి గల్లీని క్లీన్ గా తీర్చిదిద్దడమే ఫ్రీ మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ముఖ్య ఉద్దేశ్యమని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. ఫ్రీ మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మంగళవారం ఎల్బీనగర్ జోన్ లోని కార్పొరేటర్లు, అధికారులతో మేయర్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... హైదరాబాద్ నగరాన్ని క్లీన్ గా ఉంచడమే ధ్యేయంగా ఫ్రీ మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ ను నగర్ వ్యాప్తంగా ఉన్న 150 వార్డులో యుద్ధ ప్రాతిపదికన కొనసాగించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క వార్డులో మూడు, నాలుగు రోజుల్లో గల్లీ గల్లీ క్లీన్ చేయడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క వార్డును పూర్తి చేసిన తర్వాత ప్రజలు చెత్త బయట వేసిన సందర్భంలో ఫైన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛ ఆటోతో లింక్ చేయడం జరిగిందని, వారు స్వచ్ఛ ఆటో డ్రైవర్ కు నెల నెల నిర్దేశించిన రుసుం ఇవ్వకున్నా తప్పనిసరిగా స్వచ్ఛ ఆటో కే వేసే విధంగా డిప్యూటీ కమిషనర్లు,శానిటేషన్ అధికారులు వారికి అవగాహన కల్పిస్తున్నారని మేయర్ తెలిపారు. చెత్తతో పాటు మిగతా 2లో





### ప్రతి గల్లీని క్లీన్‌గా ఉంచడమే..

# ప్రీ మాన్సూన్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ఉద్దేశ్యం





**మొదటి పేజీ తరువాయి :**భవన నిర్మాణ వ్యర్థాలు డ్రైనేజీ క్లీనింగ్ కూడా చేస్తారని,ఈ విషయంలో జలమండలి అధికారులు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. ముందస్తు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ వలన పరిశుభ్రత వలన ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలందరూ సహకరించాలని మేయర్ కోరారు. ఎల్బీనగర్ నగర్ జోన్ లో కార్పొరేటర్లు, అధికారులతో సమావేశం అనంతరం మేయర్ మీడియా తో మాట్లాడుతూ. ..కార్పొరేటర్లు వారి వారి వార్డులో ఉన్న సమస్యలను విన్నవించారని, వాటిని యుద్ధ ప్రాతిపదిక పరిష్కారం చేస్తామన్నారు. ముఖ్యంగా పార్కుల అభివృ‌ద్ధి శానిటేషన్, స్టార్మ్ వాటర్ నాలా, నాలా అభివృ‌ద్ధి, సిసి రోడ్ల సమస్యలు విన్నవించారని, కొన్ని సమస్యలు జోనల్ స్థాయిలో పరిష్కారం అయ్యే అవకాశం ఉందని మరికొన్ని హెడ్ ఆఫీస్ పరిధిలో ఉన్నాయని, తాను జీహెచ్ఎంసీ కమిషనర్,వివిధ విభాగాల హెచ్ఓడి లతో సమావేశం ఏర్పాటు చేసి అవసరమైతే ప్రభుత్వ దృ‌ష్టి తీసుకుపోతామన్నారు. ముఖ్యంగా కొన్ని కాలనీలు పెరుగుతున్న నేపథ్యంలో శానిటేషన్ కార్మికుల సంఖ్య పెంచాలని కోరారని చెప్పారు. అదే విధంగా ఎస్.ఎఫ్.ఏ లు దీర్ఘకాలికంగా ఒకే చోట పని చేస్తున్నారని, వారిని బదిలీ చేయాలని మెజారిటీ కార్పొరేటర్లు కోరినట్లు మేయర్ వివరించారు.వీధి లైట్ల పై కూడా సమస్యలు విన్నవించారని, గతంలో ఉన్న ఈ ఈ ఎస్ ఎల్ కాంట్రాక్ట్ పూర్తి అయినందున వారి సబ్ కాంట్రాక్టర్లలతో కొంత కాలం జిహెచ్ఎంసి నిర్వహిస్తున్నారు. కొందరు కార్పొరేటర్లు విద్యుత్ శాఖ నుండి వచ్చిన ఎలక్ట్రికల్ ఇంజనీర్ లు డిప్యూటేషన్ పై రావడంతో వారికి జీతాలు ఎక్కువ మొత్తంలో చెల్లిస్తున్నారని, అయినా వారితో ఏమి లాభం లేకుండా పోతున్నారని, వీధి దీపాల నిర్వహణ ఇంజనీరింగ్ మెయింటెనెన్స్ కు బాధ్యత ఇవ్వాలని కోరారు. త్వరలో కమిషనర్ స్టాండింగ్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రతి పనిలో అధికారులు కార్పొరేటర్లను ఇన్వాల్వ్ చేయాలని, ఏ పని చేపట్టిన కార్పొరేటర్ల కు సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు మేయర్ వెల్లడించారు. కుక్కల బెడద నివారణకు అన్ని చర్యలు తీసుకున్నట్లు దేశంలో మరెక్కడా లేని విధంగా జీహెచ్ఎంసీ ఎక్కువ శాతం కుక్కలకు స్టెరిలైజేషన్ చేసినట్లు వివరించారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ...ఎల్బీనగర్ జోన్ లో అధిక నిధులు మంజూరు చేసినట్లు అయినప్పటికీ మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.మేయర్ ఎల్బీనగర్ జోన్ కు వచ్చిన సందర్భంగా కార్పొరేటర్ ఒక్కరికి 50 లక్షల రూపాయలు మంజూరు చేయాలని కార్పొరేటర్లు మేయర్ ను కోరారు. ఈ సమావేశం లో జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ..కార్పొరేటర్ లు సూచించిన అంశాలను క్షేత్రస్థాయిలో, పర్యటించి జోనల్ స్థాయిలో పరిష్కారం అయ్యే వాటికి పరిష్కరిస్తామని అవసరమైన నిధుల కోసం కమీషనర్ గారికి నివేదించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్.ఈ అశోక్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ లు, కార్పొరేటర్లు కొప్పుల నరసింహ రెడ్డి, కె.నవజీవన రెడ్డి, ఎం.లచ్చి రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వంగా మధుసూదన్ రెడ్డి, అరుణ, బానోతు సుజాత,ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ సర్వేయర్ల శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భూభారతిలో అసెండ్ సర్వేల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో అసెండ్ సర్వేయర్ల శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అధికారికంగా ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... భూభారతి కార్యక్రమంలో భూసర్వే ప్రక్రియను వేగవంతం చేయడంలో అసెండ్ సర్వేయర్లు కీలకంగా నిలుస్తారని వివరించారు. ఐటిఐలో సివిల్ ఇంజినీరింగ్ పూర్తిచేసిన 76 మంది అభ్యర్థులు శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీరందరికీ 50 రోజుల పాటు తగిన శిక్షణను అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శిక్షణ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అభ్యర్థులకు శిక్షణ పత్రాలను అందజేశారు.శిక్షణ పత్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా అందుకుంటున్న అరుణ శిక్షణ పత్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా అందుకుంటున్న నగర రమేష్

## మలక్‌పేట్ నూతన ఏసిపిగా సోమ వెంకటరెడ్డి



...మలక్‌పేట్, మేజర్‌న్యూస్ .మలక్‌పే ట్ నూతన ఏసిపి గా సోమ వెంకటరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో మెదక్ జిల్లా తూప్రాన్ లో ఎస్ డిపిఓ గా విధులు నిర్వహిస్తున్న ఆయన సైదాబాద్ కు వచ్చారు. ఇక్కడ పని చేసిన వెంకన్న నాయక్ డిజిపి కార్యాలయానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన సోమ వెంకటరెడ్డిని సైదాబాద్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, ఎస్సై శివశంకర్ పలువురు ఎస్సైలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ప్రజలు ( బాధితులు ) ధైర్యంగా వచ్చి పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వాలని ఏసీపీ సోమా వెంకట్ రెడ్డి ప్రజలను కోరారు.

# 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

**మొదటి పేజీ తరువాయి :**

రిజర్వేషన్లు పెంచకుంటే ఆమరణ నిరాహార దీక్షకు 1000 మంది యువకులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర బంద్ నిర్వహిస్తామని, ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. అన్ని పార్టీలు 42 శాతం రిజర్వేషన్లపై విధాన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడే సీలింగ్ విధానం రద్దు అయిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుంటే చలో ఢిల్లీ నిర్వహించి రాహుల్ గాంధీకి జరిగిన ద్రోహం పై వివరిస్తామని తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. బీసీ విద్యార్థులకు పక్కా హాస్టల్ భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ చారి, ఐక్యవేదిక అధ్యక్షులు అనంతయ్య, విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్, విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ మోదీ రాందేవ్, రాజు నేత, మణికంఠ, నరసింహ, కాశయ్య గౌడ్, చంద్రశేఖర్, బాలయ్య, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## సాలార్‌జంగ్ మ్యూజియం సమన్వయ సమావేశాన్ని నిర్వహించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు బక్రీద్ పండుగను పురస్కరించుకుని మంగళవారం సాలర్‌జంగ్ మ్యూజియంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ అధ్యక్షతన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ప్రత్యేకంగా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ నగరంలో బక్రీద్ పండుగను శాంతియుతంగా,పరిశుభ్రంగా పండుగను జరుపుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమవంతు పూర్తిగా తమ పోలీసులకు సహకరించాలన్నారు. జంతువుల అక్రమ రవాణాను అరికట్టడానికి ,భద్రతా కారణా లవల్ల హైదరాబాద్ నగర పోలీస్ కమీషనరేట్ చుట్టూ తనిఖీ కేంద్రానలు ఏర్పాటు చేస్తామన్నారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని, వాహనాలను ఆపడా నికి ,తనిఖీ చేయడానికి ప్రభుత్వ అధికారులు చట్టం అమలు సంస్థలకు మాత్రమే అధికారం ఉందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. పశు సంవ ర్థక శాఖ, బల్దియా అన్ని తనిఖీ కేంద్రాల్లో,24/7 పశు వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలని, బల్దియా అధికారులు, బక్రీద్‌కు ముందు అన్ని ప్రాంతాల్లో వీధి కుక్కలను పట్టుకునే బృందాలను మోహరించాలని,జంతువుల కళేబరాల తరలింపుకోసం ప్రతి ఇంటికి పారవేసేవిధంగా కవర్లను సరఫరా చేయాలని,పండుగ రోజున వ్యర్థాలు,కళేబరాల సేకరణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యర్థాలను పారవేసేందుకు తగిన వాహనాలు,టి ప్పర్లు,జె.సి .బి.లను అందించి,తగినంత సిబ్బందినికూడ రంగంలోకి దింపాలన్నారు. విద్యుత్,ఇంజినీరింగ్ విభాగాలు ప్రజలకు ఏలాంటి అసౌకర్యాలు కలుగకుండా నిరంతరం విద్యుత్ సరఫరాను అందించాలన్నారు. జలమండలి అధికారులు మురుగునీటిని పర్యవేక్షించి,నిరంతరం తాగునీటి సరఫరాను అందించాలన్నారు. ఆర్టీఏ అధికారులు ఆయా ప్రాంతాల్లో తగినంత డ్రైవర్లు,మెకానిక్‌లు, క్రేన్‌లను అందుబాటులో ఉండేలా చూడాలని,మత పెద్దలు,కమ్యూనిటీ ప్రతినిధులు,జంతు వ్యర్థాలలను కేవలం నిర్దిష్టమైన ప్రాంతాల్లోనే పారవేయాలని, వీధులను పరిశుభ్రంగా ఉంచాలని,పోలీసు అధికారులకు మత పెద్దలు పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,చార్మినార్ జోనల్ కమీషనర్ రఘు ప్రసాద్,ఆర్టీఏ అధికారి డా. మల్లేశ్వరి, పశు సంవర్థక శాఖ అదనపు డైరెక్టర్ డా. బాబు బేరి,జిల్లా వెటర్నరీ అధికారి డి. సోమిరెడ్డి, జలమండలి,బల్దియా,విద్యుత్ అధికారులతోపాటు నగర ఏమ్మెల్యేలు కౌసర్ మోహియుద్దీన్,మాజీద్ హుస్సేన్,జుల్ఫికర్ అలీ,జాఫర్ మెరాజ్ హుస్సేన్, ఏమ్మెల్సీ మీర్జా రహమత్‌బేగ్‌తోపాటు మత పెద్దలు, ఖురేషీలు, మౌలానాలు తదితరులు పాల్గొన్నారు

## జనసేవాదళ్ శిక్షణలో ఆరోగ్యంపై అవగాహన



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 27) :** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని సత్యసాయి గ్రామర్ హై స్కూల్‌లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్రస్థాయి జనసేవాదళ్ శిక్షణ శిబిరం మంగళవారం రెండవ రోజు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈక్యాంపులో ఆలూర్ పీహెచ్‌సీ డాక్టర్ వేద హాజరై యువతి,యువకులకు ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. శిక్షణ శిబిరంలో పాల్గొనే యువతీ,యువకులు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, మంచి ఆహారంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, మొయినాబాద్, షాబాద్‌మండల కార్యదర్శులు శ్రీనివాస్, నక్క జంగయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, కృష్ణ తదితరులు ఉన్నారు.

# అభాగ్యులకు తోడుగా నిలుస్తున్న హైదరాబాద్ యూత్ అసెంబ్లీ





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్, పీర్జాడిగూడ: సామాజిక బాధ్యతలో భాగంగా నగరంలో హైదరాబాద్ యూత్ అసెంబ్లీ అభాగ్యులకు తమదైన సాయాన్ని చేస్తూ అండగా నిలుస్తుంది. ఇందులో భాగంగా పిర్జాదిగూడ, ఇతర నగర శివారులలో ప్రత్యేక క్యాంపు ల ద్వారా నిత్యవసర పరికరాలను అందిస్తూ అందరి మన్నులను పొందుతున్నారు. వారి సేవలో భాగంగా ఇటీవలపీర్జాడిగూడలోని కృాఎష్ణ వృాఎద్ధాశ్రమంలో ఓ విశిష్ట సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. మంచంపైనే జీవితం గడిపే వృాఎద్ధుల ప్రత్యేక అవసరాలను గుర్తించి, కమోడ్ వీల్చైర్లు మరియు వాకర్లు వంటి అవసరమైన పరికరాలను అందజేయడం ద్వారా వృాఎద్ధుల జీవన నాణ్యతను మెరుగుపరిచే దిశగా ధృాఎఢమైన అడుగు వేసింది. అంతేకాకుండా తీర ప్రాంతాలలో నివసించే గుడిసె వాసులకు దోమల నుండి కాపాడుకునేందుకు మచ్చర్ల జాలర్లను అందజేశారు. దాదావు 130 కుటుంబాలకు ఈ సాయం అందినట్లు వారు తెలిపారు. అంతేకాకుండా ఆస్పత్రులకు బీపీ మీటర్లు ఆక్సిజన్ కిలోమీటర్లు టార్చ్ లైట్స్ పల్స్ ఆక్సి మీటర్లు తదితరాలను అందజేసి అనాథలకు, అభాగ్యులకు తామున్నామంటూ ఆపన్న హస్తం అందజేస్తున్నారు. ఇలా గత ఆరు నెలల్లో 5000 మందికి పలు రకాల సహాయాలను అందజేసి వారి హృాఎదయాలకు స్వాంతన కలిగించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసెంబ్లీ అధ్యక్షుడు విజయ్ వైస్ చైర్మన్ గురుతేజ సభ్యులు లక్ష్య తదితరులు పాల్గొన్నారు.

## కింగ్ కోఠి నూతన సూపరిండెంట్‌గా డాక్టర్ సంతోష్ బాబు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రి నూతన సూపరిండెంట్ గా డాక్టర్ సంతోష్ బాబు నియామకం అయ్యారు. వైద్య శాఖ కమిషనర్ అజయ్ కుమార్ ఆదేశానుసారం నేటి నుంచి సూపరిండెంట్ గా విధులను నిర్వర్తించనున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చిన్న పిల్లల విభాగవు హెచ్ఓడిగా సేవలందిస్తున్నారు. హాస్పిటల్ సూపరిండెంట్ గా ప్రస్తుతం పని చేస్తున్న డాక్టర్ గుండమ రాజు రాజేంద్రనాథ్ ఈనెల 31న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో నూతన సూపర్డెంట్ నియామకాన్ని వైద్యశాఖ కమిషనర్ ప్రకటించారు.

## ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి దోహదం

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి




ఎల్బీనగర్ ,మేజర్ న్యూస్ : పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి దోహదపడుతుం దని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ అన్నారు. చైతన్యపురి డివిజన్ సాయినగర్ కు చెందిన రాధ అనే మహిళ కిడ్నీ వైద్య చికిత్స సీఎం సహాయనిది 1,50 వేల రూ. లక్ష యాభైవేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడంతో ,బాధితురాలు రాధకు మంగళ వారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ ఎల్ఓసీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదని, నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## కురుమ సంఘం రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్‌గా ఏ.శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని అందజేసిన యెగ్గే మల్లేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర కురుమ సంఘం ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల కమిటీ చైర్మన్‌గా ఏ. శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని అందజేసినట్లు రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు యెగ్గే మల్లేశం కురుమ తెలిపారు. మంగళవారం ముస్లింజంగ్‌లోని రాష్ట్ర కురుమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా న్యాయవాది ఏ. శ్రీనివాస్‌ను,సభ్యులుగా గొరిగే కృష్ణ, కె. సదానందం, డి.ప్రవీణ్‌కుమార్,డి. ప్రకాష్‌కుమార్‌లను నియమించడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పాటు అయిన ఈ ఎన్నికల కమిటీ, గ్రామ,మండల,జిల్లాల్లో కమిటీ ప్రతినిధులు పర్యటించి,సంఘం ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఎన్నికలనుకూడా ఈ కమిటీ నేతృత్వంలో నిర్వహించడం జరుగుతుందన్నారు నూతన ఎన్నికల కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఒక మండలానికి 14 మంది సభ్యులు,జిల్లాకు 17మంది సభ్యులను ఏన్నుకుంటారని,తర్వాత జిల్లానుంచి ఏన్నికలై 17 మంది సభ్యులు, రాష్ట్ర సంఘం ఎన్నికల్లో పాల్గొని రాష్ట్ర నూతన కమిటీని ఏన్నుకుంటారని వారు తెలిపారు. ఇందులో 32 జిల్లాలతోపాటు జిహెచ్ఎంసి పరిధిలోని 24 నియోజకవర్గాలకుకూడా ఎన్నికలు నిర్వహిస్తామని, మొత్తం 952 మంది సభ్యులుకల్సి రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఓటు రూపంలో ఏన్నుకుంటారని వారు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ,ఉపాధ్యక్షులు కొండలరాజు,శ్రీకాంత్,కోశాధికారి కట్ట మల్లేశం, కె. నరసింహా,ఏక్కాల కన్నా తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయండి

- అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయండి
- జిహెచ్‌ఎమ్‌సి రివ్యూ మీటింగ్‌లో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజిహెచ్‌ఎమ్‌సి ఎల్బీనగర్ జోనల్ కమీషనర్ కార్యాలయంలో హైదరాబద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఎఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో రోడ్ల కొరకు నిధులు మంజూరు చేయాలని, శివారు కాలనీల ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించాలని, పలు కాలనీలలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని, కాలనీలలో పరిశుభ్రం కోసం ఇపుడున్న కార్మికులు సరిపోవడం లేదని, నూతన కార్మికులను నియమించాలని, రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మన్సూన్ అత్యవసర సిబ్బందిని ఏర్పాటు చేయాలని, కాలనీలలో ఖాళీ ఉన్న పార్కు స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు ప్రహారీ గోడలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.




# సంఘీభావం :

మృాఎతదేహాల సామూహిక దహనం అప్రజాస్వామికం– అంటూ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఎ స్వీకే లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది :

**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## గోవును జాతీయ జంతువుగా గుర్తించాలి

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 27) ః** గోవును జాతీయ జంతువుగా గుర్తించాలని గోరక్షదళ్ తెలంగాణ రాష్ట్ర సభ్యులు గొంగుపల్లి రాఘవ జి గోమాత అన్నారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ.... హైందవ పూజనీయ, సకల దేవతల స్వరూపంగా కొలిచే గోవుల వంశాన్ని, గోమాతను సంరక్షించేలా చట్టం తీసుకురావాలన్నారు. గోవును పవిత్రంగా బావించి పూజిస్తున్న కోటానుకోట్ల మంది భారతీయులు కుహున రాజకీయ పార్టీ తీరును ఎండగట్టాలన్నారు.గోవును పవిత్ర ంగా భావించి పూజలు చేయడం భారతీయుల సనాతన ఆచారమని గుర్తు చేశారు. రాజకీయ నాయకులు తమ స్వలాభాల కోసం కోట్లాది మంది హిందువుల మనోభావాల కన్నా గోభక్షకులకే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిప డ్డారు. బక్రిద్ సందర్భంగా అక్రమం గా గోవులను తరలిస్తు న్నారని ఆవేధన వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE,
R.R.DIST. AT: HAYATHNAGAR
0.S. No. 289 OF 2025
BETWEEN:
1. Smt. G. Jhansi Lakshmi, w/o. late Sri J.V. Mallikarjunayya, aged about 45 years, Occ: Doctor, 2. J.V. Viharika, D/o. late Sri J.V. Mallikarjunayya, aged about 22 years, Occ: Pvt. employee, Both r/o H.No.11-983/1/A, Saroornagar(V & M), RR Dist. TS ...Plaintiffs
And
1. Tahasildar, Abdullapurmet Mandal, Ranga Reddy District, TS,
2. All Concerned ...Defendants
To
All Concerned ...Defendant No.2
NOTICE
Please take notice that the above named Plaintiffs have filed a suit for declaration of legal heirs of deceased by name late Sri J.V. Mallikarjunayya, s/o late Sri J.V. Nagaiah in respect of the suit schedule of property open Plot No.12, admeasuring 200 Sq. Yards in Sy.Nos.175 & 188, Turkayamjal Village, Abdullapurmet Mandal, Ranga Reddy District, Telangana and bounded by: North : 30' wide road, South : Plot No.13 East : 25' wide road, West : Plot No.31 If any persons are having objection or right, title, interest and claim whatsoever in and over the aforementioned property and late Sri J.V. Mallikarjunayya, s/o late Sri J.V. Nagaiah they may appear before the Hon'ble Court on 10/06/2025 at 10:30 A.M, if you fails to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absences as per law.
BY ORDER OF THE HON'BLE COURT
K. Rama Murthy, Advocate,
H.No. 8-6-641, Plot No.5A1, Sairam colony, B.N.Reddy Nagar R. R. District.
Counsel for Plaintiffs

## ప్రీపెయిడ్ యూజర్ల కోసం ఎయిర్ టెల్ ఆల్ ఇన్ వన్ ఓటీటీ ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాక్‌ల ప్రవేశం

airtel

హైదరాబాద్ మేజర్ న్యూస్: భారతదేశవు ప్రముఖ టెలికమ్యూనికేషన్స్ సర్వీస్ ప్రొవైడర్లలో ఒకటైన భారతీ ఎయిర్టెల్ (ఎయిర్టెల్) ప్రీపెయిడ్ కస్టమర్ల కోసం కొత్త ఉత్తమ ఎంటర్టైన్మెంట్ ప్యాక్ లను ప్రకటించింది. 25 పైగా టాప్ ఓటీటీ ప్లాట్ఫామ్స్ యొక్క ఇండస్ట్రీ –లీడింగ్ పోర్ట్ఫోలియోకు యాక్సెస్ వస్తుంది. ఇందులో నెట్ఫ్లిక్స్, జియో హాట్స్టార్, జీ5, సోనీలివ్ వంటివి ఉన్నాయి. భారతదేశంలో ఇంత గొప్ప వినోద అనుభవాన్ని అందించే ఏకైక టెల్కో ఎయిర్టెల్. 1 నెల వ్యాలిడిటీ కోసం రూ .279 ఆకర్షణీయమైన ప్రారంభ ధరతో ప్రారంభమవుతుంది, కస్టమర్ లు ఛ 750 విలువైన వివిధ రకాల పావులర్ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ లకు యాక్సెస్ పొందుతారు., ఇంత గొప్ప ఓటీటీ స్ట్రీమింగ్ ఆప్షన్లకు యాక్సెస్ కల్పించిన ఏకైక టెల్కోగా నిలిచింది. రూ.598కే అన్లిమిటెడ్ 5జీ డేటా, అన్లిమిటెడ్ కాల్స్ తో ఎంటర్టైన్మెంట్ ప్యాక్ లను అందిస్తోంది. వినియోగ దారులు ఇప్పుడు ప్రముఖ ఓటీటీ ప్లాట్ఫామ్ల నుండి వివిధ రకాల టీవీ షోలు, బ్లాక్బస్టర్ సినిమాలు డాక్యుమెంటరీలను యాక్సెస్ చేయవచ్చు, అవి నెట్ఫ్లిక్స్, జియోహాట్స్టార్, జీ5, సోనీలివ్, లయన్స్గేట్ ప్లే, ఆహా, సన్ నెక్ట్స్, హోయిచోయ్, ఎరోస్ నౌ, మరియు షెమరూ మీ, , అన్నీ ఒకే ప్యాక్ ద్వారా వస్తున్నాయి. ఈ వివిధ ఓటీటీ సేవలను ఒక సరసమైన ప్యాకేజీగా ఇవ్వడం ద్వారా, కంపెనీ తన ప్రీపెయిడ్ యూజర్ ల మారుతున్న వినోద అవసరాలను తీర్చడానికి ప్రయత్నిస్తుంది. వ్యక్తిగత సబ్ స్క్రిప్షన్ లను నిర్వహించే చిక్కులు లేకుండా వారు ఇష్టపడే షోలు, సినిమాలు ఒరిజినల్ కంటెంట్ తో సహా 16 కంటే ఎక్కువ భాషల్లో అంతర్జాతీయ, బాలీవుడ్ మరియు ప్రాంతీయ కంటెంట్ ను సులభంగా ఆస్వాదించడానికి ఇది వారికి వీలు కల్పిస్తుంది. ఈ వ్యూహాత్మక ప్రయత్నం ఎయిర్టెల్ యొక్క విలువ ప్రతిపాదనను పెంచడమే కాకుండా, తన కస్టమర్ లకు సాటిలేని ఆనందం వైవిధ్యమైన వినోదం ఆప్షన్ లను అందించడంలో కంపెనీ అంకితభావాన్ని హైలైట్ చేస్తుంది.

# ఆలయానికి హనుమాన్ భక్త బృందం స్వాముల విరాళం



కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయంలో మండల , అర్ధమండల, పాము మండల హనుమాన్ దీక్షలు పాటించిన హనుమాన్ భక్త బృాఎందం స్వాములు ఆలయ అభివృాఎద్ధి కోసం 18,000 రూపాయలను విరాళంగా అందజేశారు. ప్రతి సంవత్సరం ఆలయ ప్రాంగణంలోని కమిటీ హాల్ లో స్వాములు దీక్ష చేసుకునేందుకు అన్ని వసతులను కల్పిస్తూ సహకరిస్తున్న బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్, ఆలయ కమిటీ సభ్యులు, ఇతర నేతలకు స్వాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం 18 వేల రూపాయల నగదును బస్తీ వెల్ఫేర్ సమక్షంలో ఆలయ కమిటీ అందజేశారు . ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ హనుమాన్ దీక్ష చేపట్టే స్వాములు ఆలయ అభివృాఎద్ధి లో భాగస్వామ్యం పంచుకోవడం అభినందించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పేర్ని ధర్మారావు, బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత్ రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్, సభ్యులు హనుమంత రెడ్డి, శంకర్ రెడ్డి , తాటి కిరణ్ కుమార్, బాల్ రెడ్డి లతో పాటుగా హనుమాన్ భక్త బృాఎందం సభ్యులు పాల్గొన్నారు.

# దీన్‌దయాల్ నగర్‌లో కార్పొరేటర్ సునీత యాదవ్ పర్యటన

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని దీన్ దయాల్ నగర్ లో మంగళవారం స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, బిజెపి సీనియర్ నాయకులు వాసుదేవరావుతో కలిసి కాలనీ లో అధ్వాన్నంగా ఉన్న రోడ్డు సమస్యను ఏఈ మధురిమకు చూపించారు. గత 20 సంవత్సరాలుగా ఇక్కడ రోడ్డు అభివృాఎద్ధి జరగలేదని, గుంతల మయంగా మారి ఉన్న ఈ రోడ్డుని సత్వరం అభివృాఎద్ధి చేయాల్సింది గా కార్పొరేటర్, అధికారులను కోరారు



# డలాస్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమెరికా న్యూ జెర్సీ లోని ప్రిన్స్టన్లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ, డలాస్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహక వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్, మాజీ ఎమ్మెల్యే గద్దరి కిషోర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గ్యదారి బాలమల్లు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చంటిలతో కలిసి జిహెచ్ఎంసి వివేకానంద నగర్ 122 డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతో కృాఎషి చేశారని అన్నారు. చావు నోట్ల తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, తెలంగాణ రాష్ట్ర డెవలప్మెంట్ కోసము అలుపెరుగని కృాఎషిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టి తెలంగాణ ప్రజలు సగర్వంగా తల ఎత్తుకునేలా చేశారని అన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలు పెరుగని పోరాటాలు చేసి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మ కమైన మార్పులు తీసుకువచ్చిందని, రైతులకు, బడుగు, బలహీనవర్గాలకు, దళి తులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. డలాస్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొనే కార్యక్రమానికి ఎన్నారై సోదరులు అందరూ పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

# దేశ తొలి ప్రధానికి కాంగ్రెస్ నేతల నివాళులు



అమీర్ పేట,మేజర్ న్యూస్: దేశ తొలి ప్రధాన పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు అమీర్ పేట డివిజన్ కాంగ్రెస్ నేతలు ఘన నివాళులు అర్పించారు. టీపీసీసీ సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి సూచనల మేరకు చాచా నెహ్రూ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ డివిజన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించి ప్రధానిగా నెహ్రూ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు ఎస్ఎస్ రావు, మహిళా అధ్యక్షురాలు రాజరాజేశ్వరి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే దేశాన్ని సొంత కాళ్ళపై నిలబెట్టే బాధ్యతను చాచా నెహ్రూ తన భుజాలపై వేసుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. అటువంటి మహా నాయకుడు కాలాతీతంగా ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కెకె,రవీందర్,నవీన్ రాజ్,గోవింద్ రాజ్,సత్యనారాయణ యాదవ్,మహేశ్, జి.సాయి గౌడ్,నరేశ్,పద్మావతి,బాబు రావు, భాస్కర్ గుప్తా,అర్ఫత్,టి.శ్రీనివాస్,వెంకన్న తదితరులున్నారు.

# పురస్కారం

సమాజసేవకుడు బంగారు తాతారా వు('వెస్సో' స్వచ్ఛంధ సంస్థ స్థాపకులు) కు విశ్వకర్మ లెజెండ్ 'డా.కొండ పి నాగేశ్వరరావు పురస్కారం' ను బాగ్‌లింగంపల్లి ఎస్వీకేలో ప్రదానం చేసారు. కమ్మరిపల్లె మల్లికార్జున కిరణ్‌కుమార్(హైదరాబాద్ ఆర్థికనేరాల సహాయ కమిషినర్)ముఖ్యఅతిథిగా హాజరై పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. డా.కే.యన్.ఆర్.హెల్పింగ్ హ్యాండ్స్ ఛైర్మెన్ కొండపి వెంకట గణేష్ బాబు ఈ పురస్కారాన్ని నెలకొల్పారు. విశ్వకర్మ నాలెడ్జ్‌సెంటర్ విశ్వనాథుల పుష్పగిరి వ్యవస్థాప అధ్యక్షులు నిర్వహించిన వేడుకలో ఈ కార్యక్రమం జరిగింది.



# హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో అపార అవకాశాలు




సోమాజిగూడ/మేజర్ న్యూస్ : హోటల్ మేనేజ్ మెంట్, ఆతిథ్యం, పాకశాస్త్ర రంగాల్లో అవకాశాలు అనేకమని, యువత నైపు ణ్యాలు పెంపొందించుకుని సద్విని యోగం చేసుకోవాలని ఇండియన్ ఫెడ రేషన్ ఆఫ్ కలినరీ అసోసియే షన్స్(ఇఫ్కా) అధ్యక్షుడు మంజిత్ సింగ్ గిల్ అన్నారు. రాయదుర్గం టీహబ్ లో రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో హోటల్, కలినరీ రంగంలో31వ రీజెన్సీ యాన్యు వల్ అవార్డ్స్ పేరుతో పురస్కారాలు ప్రదానం చేశారు. జీవిత కాల సాఫల్య పురస్కారాన్ని మంజిత్ సింగు ప్రదానం చేశారు. ఇక రీజెన్సీ హోటల్ మేనేజ్మెంట్ అండ్ కలినారీ ఆర్ట్స్ కాలేజ్ ఆధ్వర్యంలో గ్రాండ్ రీజెంట్, ఎలైట్ రీజెంట్, స్టార్ రీజెంట్ పేరుతో చెఫ్లు, హోటల్ మేనేజ్మెంట్ ఉద్యో గులు, హోటల్స్కు పురస్కారాలు అంద జేశారు. ఈ సందర్భంగా రేజెన్సీ హోటల్ మేనేజ్మెంట్ అండ్ కలినరీ ఆర్ట్స్ మిస్టర్ అందాల పోటీలు జరిగాయి. కళాశాల ఛైర్మన్ ఎండీ ఖాలెక్, ప్రిన్సిపల్ పి. రమేశ్ కుమార్రెడ్డి, హెచ్ వోడీ ఉమబాల, ఇఫ్కా ప్రధాన కార్య దర్శి చెఫ్ విజయ భాస్కరన్, మారి యట్ ఫెయిర్ ఫీల్డ్ జీఎం ఎలీజర్ ప్రకాశ్, రాయల్ ఆర్కిడ్ హోటల్ వైస్ ప్రెసిడెంట్ కుమార్ మనీష్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డికి ఘన నివాళి




కాప్రా, మేజర్ న్యూస్: ఇటీవల మరణించిన ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కాప్రా మున్సి పల్ మాజీ చైర్మన్, ఉప్పల్ శాసనసభ నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు బండారి రాజిరెడ్డి చిత్రపటానికి మంగళవారం మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సంఘసేవ కుడు, నిగర్వి, విలువలకు ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ నాయకుడు, దివంగత రాజిరెడ్డి మరణం బాధా కరమన్నారు. ఈ సందర్భంగా మృాఎతుని కుటుంబ సభ్యుల కు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# మేయర్ గద్వాల విజయలక్ష్మిఆధ్వర్యంలో సమీక్షా సమావేశం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ జోన్ పరిధిలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ హస్తినాపురం డివిజన్ పరిధిలో జరుగుతున్న ఎస్ ఎన్ డి పి నాలా పనులు నత్త నడకన జరుగుతున్నాయని, ఏపీ ఎస్సీబీ కాలనీ నుండి బైరమల్ గూడా చెరువు వరకు జరుగుతున్న పనులు అదేవిధంగా వందనపురి కాలనీ నుండి కేకే గార్డెన్ వరకు, ద్వారకా నగర్ నుండి డి ఆర్ డి ఎల్ కాలనీ వరకు పనులు ప్రారంభం కాలేదని తెలపడం జరిగింది. అనుకూలంగా స్పందించిన మేయర్ త్వరలోనే పనులను వేగవంతం చేస్తామని, ప్రారంభం కానీ పనులను తక్షణమే ప్రారంభిస్తామని తెలుపడం జరిగింది . ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్ మరియు వివిధ విభాగాల అధికారులు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

## పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్ కాలనీలో రూ. 35 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు, జలమండలి అధికారులతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. అత్యవసరం ఉన్న చోట , నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని తెలిపారు. శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం నాగప్రియ, మేనేజర్ ప్రియాంక నాయకులు కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ శిబిరాన్ని ప్రారంభించిన కల్నల్ రమేష్ సరియాల్

## బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని క్యాడెట్లకు సూచన







హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): సంగారెడ్డిలోని 33 (తెలంగాణ) బెటాలియన్ ఎన్ సీసీ క్యాడెట్ల కోసం నిర్వహిస్తున్న సంయుక్త వార్షిక శిక్షణా శిబిరాన్ని (సీఏటీసీ–) కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియాల్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం,హైదరాబాద్ (రుద్రారం) ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ, దీని నిర్వహణ కోసం మంచి వసతులను కల్పించడమే గాక, అద్భుతమైన ఏర్పాట్లు చేసిన గీతం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాడెట్లు కఠినమైన శిక్షణ పొందేందుకు, విలువైన జీవిత నైపుణ్యాలను నేర్చుకోవడానికి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడానికి ఒక వేదికగా ఇటువంటి శిబిరాలు ఉపకరిస్తాయని కల్నల్ సరియాల్ చెప్పారు. అంకితభావం, క్రమశిక్షణ, స్నేహ స్ఫూర్తితో మెలగాలని క్యాడెట్లకు సూచించారు. వ్యక్తులుగా మాత్రమే కాకుండా, దేశంలోని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఇదో మంచి అవకాశంగా అభివర్ణించారు. ప్రతి సవాలునూ స్వీకరించాలని, ప్రతి కార్యక్రమం నుంచి నేర్చుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన అభిలషించారు. దేశభక్తి, నిస్వార్థ సేవల ప్రాధాన్యాన్ని క్యాడెట్లకు కల్నల్ సరియాల్ వివరి స్తూ, సూచనలను శ్రద్ధగా పాటిం చాలని,బాధ్యతలను విస్మరించుకూడదన్నారు. నాయకత్వం, క్రమశిక్షణ వంటివి సేవ చేయడానికి ముందుకు రావడంతో ఆరంభమవుతాయని అన్నారు. శారీరక దృఢత్వం, మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన వివరించారు. డ్రిల్,శారీరక శిక్షణ (పీటీ), యోగా వంటి రోజువారీ కార్యక్రమాలతో పాటు ఆతిథ్య ఉపన్యాసాలు, సైద్ధాంతిక మాడ్యూళ్లను క్యాడెట్ల సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రూపొందించినట్టు చెప్పారు. క్యాడెట్లంతా ఒకరితో మరొకరు సంభాషించుకో వాలని, కొత్త స్నేహాలను నిర్మించుకోవాలని, సామూహిక జీవన అనుభవాన్ని గౌరవించాలంటూ కల్నల్ సరియాల్ ప్రోత్సహించారు. జీవితం అనేక సవాళ్లను మన ముందు ఉంచుతుందని,స్థితిస్థాపక ్త, పరిపక్వత, సమష్టి కృషితో వాటిని అధిగమించి విజయాన్ని సాధించాలని సూచించారు. ఈ పది రోజుల శిబిరంలో, తెలంగాణ వ్యాప్తంగా 600 మంది క్యాడెట్లు పాల్గొంటుండగా, వారిలో నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడానికి, జాతీయ సమైక్యతను పెంపొందించడానికి, నిర్మాణాత్మక శిక్షణ, కార్యకలాపాల ద్వారా జీవితకాల విలువలను నిర్మించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని ఈ శిబిరం కల్పిస్తోంది. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో సుబేదార్ మేజర్, అసోసియేట్ ఎన్ సీసీ ఆఫీసర్లు, తెలంగాణలోని ఎన్ సీసీ 9, 12, 32, 33వ బెటాలియన్ల క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు. ఈ అపూర్వ సన్నివేశాన్ని కలకాలం గుర్తుంచుకునేలా గ్రూపు ఫోటోతో ఈ కార్యక్రమం ముగిసింది.

# ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి చొరవతో పవర్ బోరు మరమ్మతు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని యాదవ్ నగర్ ఎస్ బీ ఐ బ్యాంకు సమీపంలో గల బోర్వెల్ పంప్ సెట్ పాడై పోవడంతో నీరు రాక, లేక స్థానికు లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య ను కాలనీ వాసులు ఫోను ద్వారా మల్కాజి గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యే, వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జేఏసీ వెంక న్న, మేకల రాము యాదవ్ ఆ కాలనీకి వెళ్లి దగ్గరుండి బోర్ వెల్ రిపేర్ చేయించి ప్రజల కు అందుబాటులోకి తీసుకు వచ్చారు. సమ స్యపై వెంటనే స్పందించి బోరు మరమ్మ త్తు చేయించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డికి, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా...జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి



కాప్రా, మేజర్ న్యూస్: స్వాతంత్ర సమరయోధులు, భారతదేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని ఏఎస్ రావు నగర్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, బాజీబాషా, భద్ర గామా నరసింహ తదితరులు పాల్గొన్నారు

# నెహ్రూ నగర్‌లో ఘనంగా నెహ్రూ వర్ధంతి



కాప్రా, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు,భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని మల్లాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ లో ఘనంగా నిర్వహించారు. మొసలి శ్రీనివాస్ రెడ్డి, విక్టరీ జోష్ ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి వారు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారత దేశాభివృద్ధికి దివంగత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఎంతో కృషి చేశారని,ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ రాఘవ రెడ్డి, కె.అంజి రెడ్డి, కంసాని సీతారాంరెడ్డి, గడ్డం యాదగిరి, మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయిగౌడ్, బాలరాజ్ గౌడ్, దంతూరి రాజుగౌడ్, కౌకుంట్ల రూపేంద ర్ రెడ్డి, సోనీ, సీతారాం, సాయిబాబా, ఎస్సీ సెల్ నాయకులు మణి, బాలు, హీరాలాల్ నాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవ దశాబ్ది వేడుకలు ప్రారంభం






హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : నారాయణగూడ లోని గాంధీ కుటీర్ బస్తీలో యోగా దినోత్సవ దశాబ్ది వేడుకలను ప్రభుత్వ పాలీ క్లినిక్ ( ఆయుర్వేద) కింగ్ కోఠి వారు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్, కింగ్ కోటి ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, యూపీహెచ్ఎస్సి వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్నలు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరువుకుంటున్నామని అన్నారు. ప్రస్తుతం జరిగే 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దశాబ్ది వేడుకలను దేశ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈనెల 27 నుంచి వచ్చే నెల 21 వరకు కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. అనంతరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. యోగ ఉపయోగాలు, ఆరోగ్య పరిరక్షణ, జబ్బులకు అభ్యాసం చేయాల్సిన ఆసనాలు ,చేో న విధానం తదితరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యోగ టీచర్లు నరేష్ ప్రియాంక ఆశా వర్కర్లు కళ్యాణి స్వప్న రామలక్ష్మి జయ పర్వీన్ లు పాల్గొన్నారు


# అహల్యాబాయి హోల్కర్‌కి ఘన నివాళి





హయత్ నగర్, మేజర్ న్యూస్: వుణ్యశ్లోక లోకమాతారాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతిని వురస్కరించుకుని మంగళవారం ఆమె చిత్ర పటానికి వూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎల్ బీ నగర్ నియోజక వర్గంలోని మనసురాబాద్ డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్ శివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్చకులకి చిరు సత్కారం చేశారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, అహల్యాబాయి హోల్కర్ గారు కేవలం పరిపాలకురాలు మాత్రమే కాక, మానవతా విలువలను అమలు చేసిన ఆదర్శ రాజమాతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి రంగారెడ్డి జిల్లా ఉత్సవాల కమిటీ కన్వీనర్ కొప్పుల నర్సింహారెడ్డి, కో కన్వీనర్ నందికొండ గీతారెడ్డి, తుంగతుర్తి కంటెస్టెంట్ ఎమ్మెల్యే కడియం రామచంద్రయ్య, డివిజన్ అధ్యక్షులు జయప్రకాష్, ఆదినారాయణ, మైనారిటీ మోర్చ షకీల్ మీర్జా, అమరేశ్ ముదిరాజ్, పాతూరి శ్రీధర్ గౌడ్, బొంగు రఘు గౌడ్, మహిళా మోర్చా నాయకులు , అర్చకులు, కాలనీవాసులు, సీనియర్ సిటిజన్స్, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ లాల్ నెహ్రూకు కాంగ్రెస్ నేతల నివాళి





చార్మినార్, మేజర్ న్యూస్: మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని వురష్కరించుకొని జూపార్క్ ఆవరణలోనున్న నెహ్రూ విగ్రహానికి వూలమాలవేసి కాంగ్రెస్ నేత వులిపాటి రాజేశ్ కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు నివాళ్లులర్పించారు. గత కొంతకాలంగా నెహ్రూ జూవాలజికల్ పార్క్ ఆవరణలో నెహ్రూ విగ్రహాన్ని నిర్లక్ష్యంగా వదిలేయడంపై కాంగ్రెస్ నేత వులిపాటి రాజేశ్ కుమార్ జూపార్క్ తీరుపై మండిపడ్డారు. సిబ్బంది నిర్లక్షాన్ని నిరసిస్తూ జూ పార్క్ డైరెక్టర్ ఈ విషయమై ఫిర్యాదు చేయడగా వాటిపై డైరెక్టర్ స్పందిస్తూ తక్షణమే నెహ్రూ గారి విగ్రహానికి అలంకరించి అధికారికంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి కార్యక్రమంలో భాగంగా నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ నేత వులిపాటి రాజేశ్ కుమార్ వూలమాల వేసి నివాళ్లులర్పించారు.

## మహానాడు వేదికపై మాట్లాడే అవకాశం రావడం ఆనందంగా ఉంది: టీడీపీ సీనియర్ నేత టీజీకే మూర్తి



కాప్రా, మేజర్ న్యూస్:మహానాడు వేదిక పై మాట్లాడే అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందని కాప్రా సర్కిల్ కు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు టీజేకే మూర్తి అన్నారు.మంగళవారం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సామాన్య కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దే పార్టీ –తెలుగుదేశం పార్టీ అన్నారు. మన కష్టాన్ని పార్టీ ఎప్పటికైనా గుర్తించి, గౌరవిస్తుంది అన్నారు.పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకి అనేక పదవులు లభించాయని ఆయన తెలిపారు. 1983లో టీడీపీలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, కాప్రా సర్కిల్ సెక్రటరీగా, అధ్యక్షులు గా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పార్టీకి గత 43 సంవత్సరాలుగా ఎనలేని సేవలు అందించానని చెప్పారు. తెలంగాణలో పార్టీ బలహీన పడ్డా, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, నమ్మిన సిద్ధాంతం కోసం తెలుగుదేశం పార్టీ వెన్నంటి ఉన్నానని టీజేకే మూర్తి తెలిపారు.

# డివిజన్ అభివృద్ధిపై సమీక్ష



హయత్ నగర్, మేజర్ న్యూస్: కొత్తపేట్ ఎల్బీనగర్ జోన్, జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ అధ్యక్షతన జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మీ నేతృఎత్వంలో మొదటిసారిగా అధికారికంగా డివిజన్ల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని డివిజన్ అభివృఎద్ధి, సమస్యల యొక్క అంశాలను లేవనెత్తారు. మన్సూరాబాద్ డివిజన్, హయత్ నగర్ శివారు ప్రాంతమైన కాలనీల్లో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులు, మంచినీటి పైప్ లైన్లు తదుపరి వసతులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని మరియు కాలనీలల్లో పార్కు స్థలాలు కబ్జా కాకుండా చూడాలని తెలిపారు. ప్రధానంగా మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, వినాయక నిమజ్జన కొలను, 30 నుండి 40 కాలనీలకు మంచి ఆహ్లాదకరంగా ఉండే ప్రాంతంగా అభివృఎద్ధి చేయడం జరిగిందని అట్టి చెరువులో మురుగునీరు కలిసి పరిసర కాలనీలకు విపరీతమైన దుర్వాసన వస్తుందని శాశ్వతంగా మురుగు కలవకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. చిన్న చెరువులోకి వర్షవు నీరు వచ్చేదానికి దారులన్నీ మూతపడ్డాయని వెంటనే ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి వర్షవు నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా వర్షాకాలం దృఎష్టిలో ఉంచుకొని భూగర్భ జలాలు పెరిగే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిర్దిష్టమైన ప్రణాళికలతో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని మరియు వచ్చే వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక దృఎష్టిసారించి ఎటువంటి సంఘటనలు ప్రత్యేక ప్రణాళికలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ పరిధి 3 సర్కిల్లోని కార్పొరేటర్లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా తెలుగుదేశం పార్టీ మహానాడు



కాప్రా, మేజర్ న్యూస్: కడపలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహానాడు సభలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పసువు సైనికుల ఆత్మీయ సమ్మేళనంగా మారిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి నేతలు మరియు కార్యకర్తలు భారీగా పాల్గొంటున్నారు.ఈ మహానాడులో పాల్గొన్న ప్రముఖులలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందమూరి సుహాసిని, టీజీకే మూర్తి, తెలుగు యువత మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షుడు సాయి నాగార్జున, ఐటిడిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తాళికోట హరికృాఎష్ణ, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ రాముని హరీష్ తదితరులు ఉన్నారు.పార్టీ బలోపేతానికి, రాష్ట్ర రాజకీయాల్లో టీడీపీ దిశ నిర్దేశానికి ఈ మహానాడు ప్రధాన వేదికగా నిలుస్తోంది.

# ఉద్యోగుల సమావేశం



తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణ సంస్థ ఎం ప్లాయస్ వెల్ఫేర్ బోర్డ్ సమావేశం బస్ భవన్ లో జరిగింది:ముషీరాబాద్ మేజర్ న్యూస్

# తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ధర్నా



ముషీరాబాద్,మేజర్న్యూస్ : తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డను ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద గల ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. డా.చెరుకు సుధాకర్, గద్దర్ కుమారుడు సూర్యం తదితరులు మద్దతు తెలిపారు.బోయమలుల రంగారెడ్డి గౌరవ సలహాదారులు, జేఏసీ చైర్మెన్ సయ్యద్ యాదగిరి,సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, బత్తుల సోమయ్య ప్రధానకార్యదర్శి,క్రిష్టోఫర్ ప్రధానకార్యదర్శి, చంద్రన్న ప్రసాద్,తుల్జారెడ్డి, అన్వర్ పటేల్,కోతి మాధవరెడ్డి, బోగెపద్మ,సుజి,కళాకారుల బృందం ప్రతినిధి డోలక్ యాదగిరి తదితరులు ఈ ధర్నాను నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో జేఏసీకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో ఆకలి కేకలు మహాసభ



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఆటోడ్రైవర్ల సమస్యలపై ఆటో ఆకలి కేకలు మహాసభ ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద జరిగింది. ఆటో జేఏసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గుడిమల్లు రవికుమార్ ఆటోజేఏసీ గౌరవ అధ్యక్షులు గాజుల ముఖేష్ గౌడ్ జేఏసీ చైర్మెన్, యాల్ల మురళీధర్‌గౌడ్ ముఖ్యసలహాదారు,గోపు ఐలయ్య యాదవ్ కో ఆర్డినేటర్, మంద రవికుమార్ ఆటోజేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఈ దర్నా నిర్వహించారు.కాంగ్రె స్పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటే ఎరవేర్చాలని డిమాండ్ చేసారు. ఏప్రిల్ 25న మెదక్ నరాపూర్ నుండి మే27 వరకు హైదరాబాద్ వరకు ఆటో రథ యాత్రకు వీరు నిర్వహించారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో రోగుల తాగునీటికోసం

# ఆర్వో ప్లాంట్లను ప్రారంభించిన సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వివిధ వ్యాధులతో బాధపడుతున్న రోగులు వైద్యంకోసం ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సహాయకుల సౌకర్యార్థం దాతల సహకారంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ లాంఛనంగా నూతనంగా తాగునీటి ఆర్.ఓ. ప్లాంట్లను ప్రారంభించారు. దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సి.ఎస్.ఆర్.) పథకంకింద రోగుల సౌకర్యార్థం తాగునీటి ఆర్.ఓ. ప్లాంట్లను ఏర్పాటు చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాకేష్ సహాయ్ మాట్లాడుతూ ఆసుపత్రికివచ్చే రోగుల సహాయకులకు స్వచ్ఛమైన తాగునీరును 24 గంటలపాటు అందుబాటులో ఉంటుందని, ఆసుపత్రి ప్రాంగణంలోని ఓ.టి.కాంప్లెక్స్, మార్చురీ,ఎన్.పి.ఆర బ్లాక్,నర్సింగ్ స్కూల్ సమీపంలో జనరల్ పేషంట్స్ ఏరియా,టి.బి. క్లినిక్ .జనరల్ పబ్లిక్ ఏరియా,ఓ.పి. భవనం 2వ అంతస్తు,కులీ కుతుబ్‌షా భవనంవద్ద ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వీటి నిర్వహణ బాధ్యతనుకూడా సంస్థ యాజమాన్యమే చూసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్.ఎం.ఓ.లు డా. శంకర్,ఆర్.ఎం.ఓలు డా. జి. విజయ్‌భాస్కర్,డా. రఫీ,డా.వి జయ్‌కుమార్ యాదవ్,డా. జాఫర్ హాష్మి,డా. మునావర్, డా. అనూష,నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపల్ మంజులతతో పాటుసూపరింటెండెంట్ పేషీ సిబ్బంది,కులకర్ణి,వేణుగోపాల్, శారద తది తరులు పాల్గొన్నారు.

# నేను సైతం సమాజ సేవలో కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితి

- వృత్తి క్షౌరశాల - ప్రవృత్తి సమాజ సేవ
- ప్రజా సేవే పరమావధిగా అశ్విని ఆంజనేయులు
- ఉచిత వైద్య శిబిరాలు, అన్నదానాలు, ప్రతి మంగళవారం ఉచిత హెయిర్ కటింగ్ శిబిరాలు
- ప్రముఖులచే అవార్డులు, పురస్కారాలు అందుకున్న ఆంజనేయులు
- సామాజిక సేవతో మానసిక సంతృప్తి అంటున్న అశ్విని ఆంజనేయులు








వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమనలో చాలా మందికి సామాజిక సేవ చేయాలనే తపన ఉంటుంది. కానీ వివిధ కారణాల రీత్యా నగరాలలో ఉండే యాంత్రిక ఈవన ప్రభావం వల్ల ఏమీ చేయలేక పోయామని బాధపడుతుంటారు. మరి కొందరిలో అది కార్యరూపం దాలుస్తుంది. ఆర్థిక సంబంధాలతో ముడిపడిన మనిషిగా కాకుండా మానవతా దృక్పదం కలిగిన వ్యక్తిగా సమాజ సేవే లక్ష్యంగా తన సత్తాను చాటుతూ ముందుకు సాగుతోంది. కుల వృత్తి చేసుకుంటూ ఒక సదాశయం కోసం ఆవిర్భవించిన సామాజిక సంస్థే కర్పూరి ఠాకూర్ సమాజిక సేవా సమితి తన మారు మూల ప్రాంతాలీతో పాటు పట్టణ, జంటనగరాలలో సైతం తన సేవలను విస్తరిస్తూ పలువురు ప్రముఖుల ప్రశంసలు పొందతుంది. సమైక్యతతో పాటు, పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఓ ప్రత్యేకతను చాటుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు అశ్విని ఆంజనేయులు. మధ్యతరగతి కుటుంబం అయినా కూడా తోచినంత గా సమాజ సేవ చేయాలనే తపన మానవ సేవయే మాధవ సేవగా భావించి వివిధ సామాజిక సేవలకు శ్రీకారం చుట్టారు. సరూర్‌నగర్ మండలం చైతన్యనగర్ కాలనీకి చెందిన అశ్విని ఆంజనేయులు. స్వస్థలం మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం పెద్ద దర్పల్లి, తల్లిదండ్రులు వాయిద్య కళాకారుడు అయిన అశ్విని నర్సయ్య,ఆశమ్మల కనిష్ట పుత్రుడు అశ్విని. వనస్థలిపురంలో క్షౌరశాలను నిర్వహిస్తున్నాడు. కుల వృత్తి చేసుకుంటూనే వీలు దొరికనపడుడల్లా ప్రజాసేవలో పాల్గొంటున్నారు. సమాజంలోని రుగ్మతలను రూపు మాపేందుకు నడుం బిగించింది. 2011లో వచ్చిన సందర్భం ఓ వ్యక్తిని ఆలోచింపచేసింది. ఆ వ్యక్తి ఆశ్విని ఆంజనేయులు. జీవితం శాశ్వతం కాదు, ఎంత డబ్బు ఉన్న సంపాదించినా ఏదో ఒక రోజు ఈ దేహాన్ని, ప్రపంచాన్ని నమ్ముకున్న వాళ్లను వదిలి వెళ్లక తప్పదు అన్న నిజాన్ని గ్రహించిన అతడి ఆలోచన జీవితంలో ఏదో సాధించాలన్న దిశ సాగింది. ఆ ఆలోచనకు ప్రతి రూపంగా నాయీ బ్రాహ్మణ కుల మార్గదర్శి బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంతి స్వర్గీయ కర్పూరి ఠాకూర్ ను స్పూర్తి తీసుకొని 2011లో కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితిని స్థాపించారు. వృతి రూపంగా అంచెలంచెలుగా ఎదగాలంటే ఎంతో ఓర్పు అవసరం అంతకు మించి ఎదుటి వారి పట్ల సానుకూలంగా వ్యవహరించడం అతి ముఖ్యం. ఇలా అన్నింటా సర్దుకు పోతూ క్షౌర వృత్తి లో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజాసేవ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. సమాజ సేవ కోసం బాధ్యతాయుతమైన కర్యవ్యాన్ని నిర్వర్తించినపుడే సమాజం పురోభివృద్ధి సాధిస్తుందని గుర్తించి అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నాడు అశ్విని ఆంజనేయులు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్ధాలను వివరించడం, నేత్ర దానంపూ ఉన్న అపోహాలను తొలగించడానికి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యులచే అవగాహన కల్పిస్తున్నారు. కంటి, దంత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నాడు. ఓటు హక్కు వినియోగంపై ప్ల కార్డులతో అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహి ంచడం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం పారిశుద్య కార్యక్రమాలు, పేదలకు దస్తుల పంపిణీ, ప్రముఖుల జన్మదినోత్సవాల సందర్భంగా పేదలు, అనాద లకు అన్నదానాలు, పండ్లు, దుస్తుల పంపిణీతో పాటు ప్రతి మంగళవారం తన వృత్తిఅయిన క్షౌర శాల బంద్ చేసి పేదలు, అనాధలకు ఉచితంగా హెయిర్ కటింగ్ శిబిరాలు ఏర్పాటు చేసి తన వంతు సేవా కార్యక్రమాలు చేస్తు సమాజ సేవలో ముందుకు వెలుగుతన్నారు కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అశ్విని ఆంజనేయులు. అశ్విని ఆంజనేయులు సేవలను గుర్తించిన పలువురు ప్రముఖులు, పలు సంస్థలు అవార్డులు, పురస్కారాలతో సత్కరించారు. 2015లో జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారం, 2017లో రాష్ట్ర స్థాయి ఎన్టీఆర్ ఎక్సలెన్స్ అవార్డు ప్రధానం, 2018లో సావిత్రి భాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డు, 2018లో ఉత్తమ సేవా పురస్కారం, 2019లో రాష్ట్ర స్థాయి స్పూర్తి రత్న సేవా అవార్డు, 2022లో సేవా పురస్కారం, 2024లో విశిష్ట ప్రతిభ సేవా రత్న అవార్డు జస్టిస్ చంద్రయ్య చేతుల మీదుగా, 2024లో తెలుగు ప్రైడ్ అవార్డు, 2024 ఉగాది పురస్కారం ఉప్పల శ్రీనివాస్‌గుప్తా చేతుల మీదుగా అందుకున్నట్లు అశ్విని ఆంజనేయులు తెలిపారు. అనాధలు, పేదలకు సేవ చేయడంలో ఉన్న ఆనందం మరొకటి ఉండదని, ప్రజా సేవే పరమావధిగా అనాధల అభ్యున్నతి కోసం పాటు పడాలని, సామాజ హితం కోసం నిస్వార్ధంగా ప్రతి పౌరుడు తోటి వారికి కొంత సహాయం చేస్తు మానవత్వాన్ని చాటాలని ఈ సందర్భంగా సామాజిక సేవకులు అశ్విని ఆంజనేయులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నిరుద్యోగులకు యువతి, యువతకు సువర్ణ అవకాశం

- బషీరాబాద్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్
- 29న మెగా జాబ్ మేళా



బషీరాబాద్ మేజర్ న్యూస్ మే 27): బషీరాబాద్ మండలం పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ కోరుతూ. తాండూరు శాసనసభ్యులు బొయ్యని మనోహర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఈ జాబ్ మేళాకు దాదాపుగా 50 పైగా కంపెనీలు వస్తున్నాయి. 10,000 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం నిర్వహిస్తున్న జాబ్ మే లను బషీరాబాద్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలను పొందాలన్నారు. బషీరాబాద్ మండల లో దాదాపు 40 గ్రామాలు నుండి పెద్ద సంఖ్యలో యువత పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ జాబ్ మే లకు అర్హత పదో తరగతి నుండి డిగ్రీ చదివిన నిరుద్యోగులు హాజరు కావచ్చు వయస్సు పరిమితి లేదు.ఇంటర్వ్యూ జరుగు స్థలం ఈ వినాయక కన్వెన్షన్ తాండూర్.

# గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

## తిమ్మాయిపల్లిలో గ్రామంలో ఘటన




యాలాల మేజర్ న్యూస్:(మే 27) మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన అన్నారం హన్మంతు(38) మంగళవారం ఉదయం గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లాడు.పనులు ముగించుకుని తిరిగి వస్తుండగా అకస్మాత్తుగా కిందపడిపోయాడు.గమనించిన కూలీలు తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు పరిశీలించిన అప్పటికే హన్మంతు మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనను ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లినట్టు ఏపీవో జనార్ధన్ తెలిపారు.

# పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ గిరి




**యాలాల మేజర్ న్యూస్:(మే 27)**

బక్రీద్ పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాలాల ఎస్ఐ హెచ్చరించారు,లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో చెక్ పోస్టులో వాహనాలు తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఎస్ఐ గిరి మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణా కట్టడి చేసేందుకు ప్రత్యేక చెక్ పోస్టు ఏర్పాటు చేశారు.ఎవరైనా అనుమతి లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని,అక్రమ రవాణా పేరుతో గొడవలు సృష్టిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

● జూన్ 9, 10 తేదీలలో రెండు రోజుల శిక్షణ ● జిల్లా జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి ● విజ్ఞప్తి చేసిన జిల్లా కమిటీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్,మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి కి సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి లు వినతిపత్రం అందజేశారు. జూన్ 9, 10 వ తేదీలలో శిక్షణ తరగతులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 50 మంది జర్నలిస్టులకు నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెండు రోజులపాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురు ప్రొఫెసర్లతో, సీనియర్ జర్నలిస్టులతో తరగతులు జరుగుతాయని అన్నారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనాలను మీడియా అకాడమీ ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజులు శిక్షణ పొందిన వారికి మీడియాకాడమీ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అధ్యక్షులు ఎంఏ కరీం, ఉప్పల్ నియోజకవర్గం యూనియన్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు తిరుపతి రెడ్డి, నరోత్తం రెడ్డిలు పాల్గొన్నారు.

## డబుల్ రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు

# అక్రమంగా నిర్మాణం చేపట్టిన వారిపై కేసు

నిజాంపేట, మేజర్ న్యూస్: ఒక ప్లాట్ ను రెండుసార్లు విక్రయించిన వారిపై బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి పూర్వపరాలు ఇలా ఉన్నాయి. మల్కాజ్ గిరి కి చెందిన వి సందీప్ రెడ్డి సర్వే నంబర్ 233/5 లోని 41 నెంబర్ ప్లాట్ 326 ఆరు చదరవు గజాల విస్తీర్ణం గల ప్లాట్ 2015 సంవత్సరంలో పి శ్రీనివాస్ నుండి కొనుగోలు చేయడం జరిగింది. పి శ్రీనివాస్ 2003లో ఎల్. వి. రామ రావు వద్ద నుండి రిజిస్టర్ దస్తావేజు ద్వారా కొనుగోలు చేశారు. కొలను కంసమ్మ కొలను పాండు రంగారెడ్డి, కొలను మహేశ్వర్ రెడ్డికి నిజాంపేట సర్వే నంబర్లు 313, 314, 315 సర్వే నంబర్ లో ప్లాట్ నెంబర్ 44 లో 318.33 చదరవు గజాల విస్తీర్ణంలో గలదు. ఈ ముగ్గురు ప్లాట్ ను నలభై ఒక్క చదరవు గజాలు మినహాయించి 2003లో జి రాజశేఖర్ అనే వ్యక్తికి 2005లో ఆర్. శ్రీనివాస రావు అనే వ్యక్తికి బాణాల వీర బ్రహ్మాచారికి రిజిస్ట్రేషన్ దస్తా వేజుల ద్వారా 2005లో విక్రయించారు. బాణాల వీర బ్రహ్మాచారి ఆ ప్లాట్ లో బిల్డింగ్ కూడా కట్టుకున్నాడు వాస్తవానికి ఈ మూడు సర్వే నంబర్లతో కూడిన లేఅవుట్ అది కూడా అప్రూవ్డ్ లేఔట్ అందులోనిది. ఈ 44 నెంబర్ గల ప్లాటు ఫలితంగా ముగ్గురికి 44వ ప్లాట్ లో 41 గజముల తప్ప అమ్మటానికి ఏమి మిగలలేదు ఇదిలా ఉండగా వి సందీప్ రెడ్డి ప్లాట్ 41 నెంబర్ గలది ఖాళీగా ఉండడం వలన పై ముగ్గురికి ఆ ప్లాట్ పై కన్ను పడింది. దాన్ని కబ్జా చేయడానికి వక్ర బుద్ధితో 2011లో సరిహద్దులు కొద్దిగా మార్పు చేసి మహేశ్వర్ రెడ్డి, పాండు రంగారెడ్డికి చెల్లెలు అయిన కందాల సువర్ణకి అదే విస్తీర్ణంలో 2011లో గిఫ్టిడి రిజిస్టర్ చేయడం జరిగింది. అదంతా పేపర్ పైన ఉండడంతో సందీప్ రెడ్డికి తెలియదు గిఫ్ట్ లు కూడా 44వ ప్లాట్ అని పేర్కొనడం జరిగింది. ఎక్కువసార్లు రిజిస్టర్ అయితే హక్కు బంగపడుతుందని అనే ఉద్దేశంతో బ్యాంకులో లోన్ తీసుకొనడం జరిగింది. హెచ్ఎండిఏ కి అనుమతికి వెళ్లి ఒక సీల్డ్ 4 ఫ్లోర్లతో 2023లో పర్మిషన్ తెచ్చుకోవడం జరిగింది. కానీ భవన నిర్మాణం జరగలేదు. వి సందీప్ రెడ్డి ఎప్పుడైతే ఫ్లాట్ దగ్గర హడావిడి చేశారో అప్పుడు కందాల సువర్ణ ఆమె భర్త కందాల వెంకట రమణారెడ్డి బలవంతంగా ఫ్లాట్ లోనికి ప్రవేశించి షెడ్డు నిర్మాణం చేశారు. గత నెల 19, 20 తేదీలలో అర్ధరాత్రి మొదలుపెట్టి హడావిడిగా నిర్మాణం చేపట్టారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదు. దీంతో సందీప్ రెడ్డి తన దగ్గర ఉన్న డాక్యుమెంట్లను సాక్షదారులతో బాచుపల్లి పోలీసులు లోతైన విచారణ జరిపి కేసు నమోదు చేయడం జరిగింది 526/2025 భారతీయ న్యాయ సంహిత లోని 318 (4),329(3), 324(4), ఆర్డబ్ల్యూ 3(5) సెక్షన్ ల కింద బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

# జీహెచ్ఎంసి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

## విజేతలకు బహుమతులు అందజేసిన కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి




చందానగర్, మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. జీహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి మంజుల రఘునాథ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. యువత ప్రస్తుత విషయాలపై అవగాహన పెంచుకోవాలని ,అన్ని రంగాలలో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.





# పోలీస్ సంరక్షణలో తప్పి పోయిన బాలిక

మియాపూర్, మేజర్ న్యూస్ : మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాల్ రావు నగర్ కాలనీలో ఓ బాలిక అదృశ్యమై పోలీసుల సంరక్షణలో చేరింది. బాలికను గుర్తించిన పోలీసులు ఆమెను తమ సంరక్షణలో ఉంచారు. తన పేరు జ్యోతిక అని, తల్లిదండ్రుల పేర్లు అఖిల, నవీన్ అని చెబుతుందని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఎవరైనా ఈ పాపను గుర్తిస్తే తన ఫోన్ నెంబర్ 87125 68116 కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ శ్రీనివాస్ నగర్ లోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు మంగళవారం అత్యంత వైభవపయతంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో శ్రీ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ లు పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అరుణ్ గురు స్వామి, బ్రహ్మ శ్రీ రాజన్ నంబూద్రి గురు స్వామి, శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ప్రధాన అర్చకులు నాగార్జున ఆచార్యులు (లాలు స్వామి), కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, హరి బాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆకిటి శ్రీనివాస్ రెడ్డికి... అభినందనలు



కాప్రా, మేజర్ న్యూస్: కుషాయిగూడ వెజిటేబుల్ మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఆకిటి శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం ఏఎస్ రావునగర్ డివిజన్-2 అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072